క్లుప్తంగా

ఎమ్మెల్సీ పుట్టినరోజు వేడుకలు



ఎమ్మెల్సీ రఘురాజు దంపతులను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

శృంగవరపుకోట: ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పుట్టినరోజు వేడుకలను మండలంలోని బొడ్డవర గ్రామంలోని స్వగృహంలో అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబీకుల సమక్షంలో కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన ఇంటి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో పలువురు నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

తాండ్రంగిలో వైద్యశిబిరం

జామి:తాండ్రంగి గ్రామంలో సాయిసూపర్ స్పెషాలటీ ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు కిశోర్, శ్వేత 150 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసి, అవసర మైన వారికి మందులు పంపిణీ చేశారు. గ్రామపెద్దలు కరక దశరథ, బీల సూరినాయుడు, సీహెచ్.పాపునాయుడు సహాయ సహకారాలు అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు



హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థి నులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. విజయనగరం రాజీవ్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్-17 విభాగంలో విద్యార్థినులు పి.రేణుక, ప్రవంతి, జ్ఞానేశ్వరి, పి.గాయత్రీ సత్తాచాటారు.వీరిని కేజీబీవీ ప్రత్యేకాధికారి ధనలక్ష్మి అభినందించారు.

నిత్యన్నదానికి శ్రీకారం

బొండపల్లి:దేవుపల్లి రాజరాజేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో నిత్యన్నదాన కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. తొలిరోజు ఒక దాత సహకారంతో 300 మందికి ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశామని అర్చకులు దూసి శ్రీధర్ శర్మ తెలిపారు.

సక్రమంగా విధులు నిర్వర్తించాలి

మెంటాడ(గజపతినగరం రూరల్): అంగన్‌వాడీ కార్యకర్తలు సక్రమంగా విధులు నిర్వర్తించాలని గజపతినగరం ఐసీడీఎస్ పీఓ పి.నాగమణి సూచించారు. జాతీయ పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా గజపతినగరంలోని ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. తల్లి పాల విశిష్టత, పౌష్టికాహారం ఆవశ్యకతపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాజెక్టు పరిధిలో తొలవిడతగా 75 అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన తూనిక యంత్రాల(వేయింగ్ మిషన్లు)ను కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హైమావతి, శకుంతల, శ్యామలాదేవి, మెంటాడ, దత్తిరాజేరు, గజపతినగరం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

దత్తిరాజేరు తహసీల్దార్‌కు బదిలీ

దత్తిరాజేరు: పీఎం కిసాన్, లాండ్ మ్యుటేషన్ల జారీలో జాప్యం చేయడం వల్ల మండల తహసీల్దార్ బి.గురుమూర్తికి గురువారం సాయంత్రం బదిలీ అయ్యింది. జిల్లా డ్వామా కార్యాలయం అసిస్టెంట్ విజిలెన్స్ అధికారిగా పని చేస్తున్న బి.సుదర్శనరావు ఇక్కడికి తహసీల్దార్‌గా రానున్నారు. బదిలీ అయిన తహసీల్దార్ డ్వామా కార్యాలయానికి వెళ్లనున్నారని ఉన్నతాధికారులు తెలిపారు.

సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు

కొత్తవలస: సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని జిల్లా మానసిక వైద్యురాలు మౌనిక తేజశ్విని అన్నారు.సెప్టెంబర్ 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా వియ్యంపేట గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పలు అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల ఒత్తిడి తట్టుకోలేక, దగ్గర వాళ్లు దూరమైనప్పుడు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. సమస్యలు ఉంటే స్నేహితులు,కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకువెళితే పరిష్కారం దొరుకుతుందని, ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు.శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు. మానసిక ఒత్తిడికి గురయ్యే వారు సలహాలు,సూచనల కోసం జాతీయ టెలిమానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416ను సంప్రదించా లని సూచించారు.వైద్యాధికారి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ టి.జయశ్రీ, మానసిక ఆరోగ్య సిబ్బంది రాజు,సంతోష్, మంగమ్మ,దీప పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

హిందీ భాషా దినోత్సవాన్ని గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులకు వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హిందీ పండిట్‌లు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు మాట్లాడుతూ హిందీ భాషను 1949 సెప్టెంబర్ 14న భారతదేశ అధికార భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, నాటి నుంచి ఏటా సెప్టెంబర్ 14న హిందీ దివస్‌గా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



లక్కవరపుకోట: మీరాబాయి వేషధారణలో జమ్మాదేవిపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థిని



చీపురుపల్లిరూరల్: రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన



వేపాడ: నీలకంఠరాజపురం ఉన్నత పాఠశాల విద్యార్థినుల థింసా నత్యం



కొత్తవలస: కంటకాపల్లి హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు



శృంగవరపుకోట: ధర్మవరం హైస్కూల్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



లక్కవరపుకోట: గొల్జాం ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు



గుర్ల: గుర్ల హైస్కూల్‌లో సాంకేతిక పరిజ్ఞాన పరికరాల ప్రదర్శనను తిలకిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సన్యాసినాయుడు, ఎంఈఓ భానుప్రకాష్



మెంటాడ(గజపతినగరం రూరల్): గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శోభ



వేపాడ: సోంపురం ఉన్నత పాఠశాలలో వేడుకలు



లక్కవరపుకోట: కొట్యాడ హైస్కూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): తాటిగూడ పాఠశాలలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ,ఉపాధ్యాయులు

అభివృద్ధి పనులపై సమీక్ష

కొత్తవలస: శృంగవరపుకోట నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా చేపట్టిన, చేపడుతున్న పనులపై అధికారులను ఆరా తీశారు. రోడ్లు,భవనాల శాఖ పరిధిలో రూ. 39 కోట్లు, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ పరిధిలో రూ.35 కోట్లతో పనులు చేస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు. గృహ నిర్మాణశాఖ పరిధిలో నేటి వరకు 9,770 ఇళ్లను మంజూరు చేశామని, వీటిలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న ఇళ్లకు రూ.104కోట్లు బిల్లులు అందించామని హౌసింగ్ అధికారులు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు శాఖల వారీగా ఎన్ని పనులు, ఎంత నిధులు మంజూరయ్యాయో నివేదిక అందజేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో అయిదు మండలాల ఎంపీడీఓలు వై.పద్మజ, జి.జ్ఞానేశ్వరరావు ,కె.శేషుబాబు, సతీష్, బి.వి.ఎస్.పట్నాయక్, పలు శాఖ డీఈలు,ఏఈలు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

అవినీతికి తావులేదు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అవినీతికి తావులేదని, ప్రజలకు ప్రభుత్వసేవలు,పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట పట్టణంలోని సచివాలయం-2 పరిధిలోని పలు వీధుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో కలిసి గురువారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. కొన్నిసమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కె.భారతి, కె.ఈశ్వరి, మమ్ములూరి సోంబాబు, రంది అనంత్, ఆవాల కృష్ణ, సరిపల్లి గణేష్, నాగరాజు, ఈశ్వరఅప్పలనాయుడు, మోపాడ కోటి పాల్గొన్నారు.



వృద్ధురాలికి పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వైఎస్సార్ బీమాతో ఆర్థిక భద్రత

చీపురుపల్లి: వైఎస్సార్ బీమా పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్‌కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బి.మురళి కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయంగా రూ.10 వేలను వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణతో కలిసి గురువారం ఆమె అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి తిరుమల, కోరుకొండ దాలయ్య, రౌతు కనకరాజు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న సర్పంచ్ సుధారాణి, శ్రీనివాసనాయుడు, వంశీకృష్ణ

మరడాంలో పులి అలజడి



మరడాం వద్ద మామిడి తోటలో పులి పాదముద్రలను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

దత్తిరాజేరు: మండలంలోని మరడాం గ్రామ సమీపంలోని మామిడి తోటలో కనిపించిన పులి పాదముద్రలు స్థానికుల్లో అలజడి రేపాయి. పాదముద్రలను గుర్తించిన రైతు వరుపుల వెంకటరమణ, సర్పంచ్ భర్త పోతల శంకరరావు అటవీశాఖ అధికారులకు గురువారం సమాచారమిచ్చారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రవికుమార్, రాజబాబు, రిషికేష్‌లు పాదముద్రలను పరిశీలించి పులివిగా నిర్ధారించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి సమయాల్లో సంచరించవద్దన్నారు.

అన్నదాన పథకానికి ఆర్థిక సహాయం



లయన్స్ క్లబ్ ప్రతినిధులకు నగదు అందజేస్తున్న దాత శోభన్‌బాబు

చీపురుపల్లి: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకానికి గరివిడి మండలం అప్పన్నవలస గ్రామానికి చెందిన శోభన్‌బాబు, భాగ్యలక్ష్మి దంపతులు రూ.12 వేల ఆర్థిక సహాయం చేశారు. గురువారం తమ కుమారుడు ఆకాష్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన పథకానికి ఆర్థిక సహకారం అందజేసినట్లు వారు తెలిపారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఎస్.సన్యాసిరావు, ఎస్.దుర్గారావు మాట్లాడుతూ శాశ్వత అన్నదాన పథకంలో భాగంగా ఎంతో మంది నిరాశ్రయులకు రోజూ భోజనం అందజేస్తున్నట్లు చెప్పారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



కొత్తవలస: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: చదువుతో పాటు క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభిచారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారో, అంతే స్థాయిలో క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పీఈటీ పాపమ్మ మాట్లాడుతూ మండల స్థాయి అండర్-14,17 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, షటిల్, త్రోబాల్,లాంగ్ జంప్, హైజంప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 12 పాఠశాలల నుంచి సుమారు 130 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి, ఎంఈఓలు జి.శ్రీదేవి,బండారు శ్రీనివాసరావు, హెచ్‌ఎం చీపురపల్లి ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చెల్లయ్య, పలు పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

బొండపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండలస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. అండర్-14,17 విభాగాల్లో తొమ్మిది క్రీడల్లో నిర్వహిస్తున్న ఈపోటీలకు మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలతో పాటు కస్తుర్బా గాంధీ విద్యాలయం నుంచి 230 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారిని నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. ఎంఈఓలు శోభారాణి, ఎ.వెంకటరమణ, హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, స్థానిక సర్పంచ్ బొండపల్లి ఈశ్వరరావు, ఎంపీటీసీ బి.శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కోళ్ల వెంకటరమణ, పీఈటీలు పాల్గొన్నారు.



కొత్తవలస: ఉత్సాహంగా బాలికల కబడ్డీ పోటీలు



బొండపల్లి: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు,జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

పథకాలను సద్వినియోగించుకోండి

కొత్తవలస: స్వయం ఉపాధి కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను యువత సద్వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు సూచించారు. చిన్నిపాలెం గ్రామానికి చెందిన సీమునిరి జ్యోతికి పీఎంఈజీపీ పథకంలో భాగంగా మంజూరైన రూ.5లక్షల విలువైన డీజే సౌండ్ సిస్టంను గురువారం అందజేశారు. వెలుగు సీసీలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు



దత్తిరాజేరు: టి.భూర్జవలసలో పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ క్రాంతికుమార్, నాయకులు

బొండపల్లి: అర్హులందరికీ పార్టీలకతీతంగా పథకాలు, పింఛన్లు మంజూరు చేస్తున్నామని జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు తెలిపారు. దేవుపల్లి గ్రామంలో పలువురికి మంజూరైన నూతన పింఛన్లను గ్రామ సచివాలయంలో గురువారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు రాపాక వెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చారు

దత్తిరాజేరు: ఎన్నికల హామీలన్నింటిని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చారని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయు డు, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు అన్నారు. టి.భూర్జవలస, ఇంగిలాపల్లి గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. టి.భూర్జవలస సర్పంచ్ మంత్రి క్రాంతికుమార్, ఇంగిలాపల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు గర్భాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుర్ల మండలంలో..

గుర్ల: మండలంలోని చింతపల్లిపేట, జమ్ము గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను ఆయా గ్రామాల సర్పంచ్‌లు జమ్ము శ్రీదేవి, గొర్లె నరసింహమూర్తి గురువారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జమ్ము అప్పలనాయుడు, జమ్ము రామ్మూర్తి పాల్గొన్నారు.



గుర్ల: చింతపల్లిపేటలో వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ జమ్ము శ్రీదేవి

జామి మండలంలో..

జామి: మండలంలోని జాగరం గ్రామంలో నూతన పింఛన్లను ఎంపీటీసీ పాడిపిరెడ్డి నరసింహనాయుడు, గ్రామ పెద్దలు గణపతిరాజు నరసింహరాజు, అల్లు పైడినాయుడు, అల్లు అప్పలనాయుడు, జె.ఈశ్వర ప్రసాద్ పంపిణీ చేశారు. తాండ్రంగిలో గ్రామపెద్దలు కరక దశరథ, బీల సూరినాయుడు, రామునాయుడు,సీహెచ్.పాపునాయుడు,రామ రాజు పింఛన్లు అందజేశారు.



గుర్ల: జమ్ములో పింఛన్ నగదు అందజేస్తున్న సర్పంచ్ నరసింహమూర్తి, సచివాలయ సిబ్బంది



బొండపల్లి: దేవుపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



జామి: తాండ్రంగిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న గ్రామ పెద్దలు దశరథ, తదితరులు



జామి: జాగరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ నరసింహనాయుడు, తదితరులు